బండ్లగూడ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులకు వీడ్కోలు

బండ్లగూడ: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ హిమాయత్‌సాగర్‌లోని కార్యాలయంలో పాలక సంస్థ కౌన్సిల్ పదవీ కాలం ఐదు సంవత్సరాలు పూర్తికావడంతో కార్పొరేటర్లకు, కోఆప్షన్ సభ్యులకు వీడ్కోలు అభినందన సభ నిర్వహించారు. కమిషనర్ శరత్‌చంద్ర అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం అల్పాహార విందు ఏర్పాటు చేశారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం



కార్యవర్గ సభ్యులు

మణికొండ: మున్సిపాలిటీ పరిధిలోని వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలకాపూర్ టౌన్‌షిప్‌లోని అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడిగా ఓలం యాదగిరిని మరోసారి ఎన్నుకున్నారు. కార్యదర్శిగా దేవిశెట్టి శ్రీధర్, కోశాధికారిగా బుక్కా బ్రహ్మానందంలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తమ అసోసియేషన్ తరఫున రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. సేవాకార్యక్రమాలతోనే ప్రశాంతత చేకూరుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని కోరారు.

మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారుల నియామకం

మణికొండ: మున్సిపాలిటీల పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఆదివారం సాయంత్రం వెలువడిన ఉత్తర్వులలో భాగంగా మణికొండ మున్సిపాలిటీకి మున్సిపల్ శాఖ సీడీఎంఏలో రీజనల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న జె.శ్రీనివాసరావును, అదే శాఖలో జాయింట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న పి.శ్రీధర్‌ను నార్సింగి మున్సిపాలిటీ, శంషాబాద్ మున్సిపాలిటీలతో పాటు బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌కు ప్రత్యేక అధికారులుగా నియమించారు. తదుపరి ఎన్నికలు జరిగి కొత్త పాలక కమిటీ ఏర్పాటు అయ్యే వరకు ప్రత్యేక అధికారుల నియామకం కొనసాగుతుందని ఉత్తర్వుల్లో పేర్కొంది.

జానపద కళలకు నేటికీ ఆదరణ



జానపద కళాకారుడు అనిల్‌కు జ్ఞాపికను అందిస్తున్న సాయిబాబాచారి

గోల్కొండ: జానపద కళలకు నేటికీ ఆదరణ ఉందని గోల్కొండ జగదాంబిక మహంకాళి అమ్మవారి వృత్తిపని వారి సంఘం మాజీ అధ్యక్షుడు బి.సాయిబాబాచారి అన్నారు. ప్రముఖ జానపద గేయాల గాయకుడు అనిల్‌ను ఆయన సన్మానించారు. జానపద కళాకారుల కళలను ప్రభుత్వం ప్రోత్సహించాలని, ప్రతి నియోజకవర్గానికి జానపద గేయాలు, జానపద కళారూపాలు నేర్పించడానికి కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. దీని వల్ల నేటి యువత సైతం వాటిని నేర్చుకునే అవకాశం ఉంటుందని అన్నారు.

పీస్ అండ్ మైత్రీ కమిటీ సభ్యులు పారదర్శకంగా పని చేయాలి

గోల్కొండ: పీస్ అండ్ మైత్రీ కమిటీ సభ్యులు మరింత పారదర్శకంగా పని చేయాలని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. ఆదివారం ఆయన గోల్కొండలో గోల్కొండ పీస్ అండ్ మైత్రి కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన పీస్ అండ్ మైత్రి కమిటీలు స్థానికంగా జరిగే పండుగలు, ఉత్సవాల సందర్భాలలో పోలీసులకు సహకరిస్తూ పండుగలు ప్రశాంతంగా జరిగేలా సహకారాన్ని అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీస్ అండ్ మైత్రీ కమిటీ సభ్యులు ఆజామ్, ఖరుద్దీన్, ఆబేద్, ఇలియాస్ ఆలీ, మిర్జా ఎక్బాల్ అహ్మద్, నర్సింహ్మా, గోల్కొండ కోట సీనియర్ పరిరక్షణ అధికారి మల్లేశం తదితరులున్నారు.



ఎస్ అండ్ మైత్రీ కమిటీ సభ్యులతో గోల్కొండలో సమావేశమైన ఎమ్మెల్యే కౌసర్



హౌసింగ్ బోర్డు కాలనీలో బీజేపీ ఓబీసీ మోర్చా నేత అడికె రాజు



లక్ష్మీగూడలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్‌దాస్‌గౌడ్...



కాటేదాన్‌లో బీజేపీ రాజేంద్రనగర్ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి...



టీఎన్‌జీవోస్ కాలనీలో...

మెరిసిన మువ్వన్నెల జెండా

గణతంత్ర దినోత్సవాలు సంబురాలు రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో ఆదివారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, వ్యాపార సముదాయాలు, వివిధ సంస్థలలో త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు. పలు ప్రాంతాల్లో సేవాకార్యక్రమాలను నిర్వహించారు. జాతీయ జెండాలను ఆవిష్కరించిన అనంతరం మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాలు ప్రజాప్రతినిధులు, అధికారులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక నేతలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అలనాటి నాయకుల పోరాట పటిమ, దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు జరిగిన పోరాటంలో వారు చేసిన త్యాగాలను నెమరువేసుకున్నారు. వారిని ఆదర్శంగా తీసుకోవాలని, వారి ఆశయాల సాధనతోనే నవ భారతం సాక్షాత్కారం అవుతుందని పిలుపునిచ్చారు.

– రాజేంద్రనగర్ జోన్ బృందం



నార్సింగిలో మాట్లాడుతున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



పీబీఈఎల్ సిటీలో సీతారామ, లక్ష్మణుల వేషధారణలో చిన్నారులు



లక్ష్మీగూడలోని విజేత టాలెంట్ స్కూల్‌లో...



అత్తాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ వెంకటరామిరెడ్డి...



అత్తాపూర్ జెడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం శ్రీలత



లక్ష్మీరాం హరణ్ అపార్ట్‌మెంట్‌లో రాజేంద్రనగర్ డీసీ రవికుమార్...



పీబీఈఎల్ సిటీలో ఏపీ సంస్కృతి వేషధారణలో...



నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి



శంషాబాద్ మండలం పిల్లోనిగూడలో...



కోకాపేటలో టీపీసీసీ అధికార ప్రతినిధి జైపాల్‌రెడ్డి



వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వీసీ జానయ్య



శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో...



మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్



శంషాబాద్ ఆరో వార్డులో కౌన్సిలర్ కుమార్...



నార్సింగి పీఏసీఎస్ కార్యాలయం వద్ద చైర్మన్ కృష్ణ



బండ్లగూడలో మున్సిపల్ కమిషనర్ శరత్‌చంద్ర...



కిస్మత్‌పూర్‌లో బీజేపీ రాష్ట్ర నేత అన్నపురెడ్డి భీమార్జున్‌రెడ్డి

అభివృద్ధి సంతృప్తినిచ్చింది

మణికొండ, నార్సింగి మున్సిపల్ చైర్మన్‌లు





మణికొండ, నార్సింగ్ కౌన్సిల్ సభ్యులకు వీడ్కోలు పలుకుతున్న కమిషనర్లు

మణికొండ: గడచిన ఐదు సంవత్సరాలుగా మున్సిపాలిటీల అభివృద్ధికి తమ వంతు చిత్తశుద్ధితో కృషి చేశామని, తాము చేపట్టిన.. చేసిన అభివృద్ధి సంతృప్తిని ఇచ్చిందని మణికొండ మున్సిపల్ చైర్మన్ కె.నరేందర్ ముదిరాజ్, వైస్ చైర్మన్ కె.నరేందర్ రెడ్డి, నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మన్ జి.విజయ్‌బాబు అన్నారు. ఆదివారంతో వారి పదవీ కాలం ముగియడంతో మున్సిపల్ కార్యాలయాల్లో కమిషనర్లు డి.ప్రదీప్‌కుమార్, టి.కృష్ణమోహన్‌రెడ్డిల ఆధ్వర్యంలో వారిని ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలలో ఉన్న నిధుల లభ్యతను బట్టి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు సౌకర్యాలను కల్పించాలన్నారు. తమకు మున్సిపాలిటీలలో పనిచేసిన కమిషనర్‌లు, ఇంజినీరింగ్ అధికారులు పూర్తి స్థాయిలో సహకరించారన్నారు. రాబోయే రోజుల్లోనూ ప్రజల్లో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమాల్లో మున్సిపల్ మేనేజర్‌లు యోగేష్, శ్రీధర్, కౌన్సిలర్‌లు, కోఆప్షన్ సభ్యులు, డీఈలు, ఏఈలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



శంషాబాద్: రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి(50)మృతిచెందిన సంఘటన ఆర్‌జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు... శనివారం రాత్రి తొండుపల్లి వైపు నుంచి శంషాబాద్ వైపు రహదారి పక్కన నడుచుకుంటూ వస్తున్న ఆయనను వాహనం ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. పక్కనే ఉన్న ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తుండగా మృతిచెందాడు. ఒంటిపై తెల్లని చొక్కా, నలుపు రంగు ప్యాంటు ఉన్నాయి. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఉత్తమ ప్రతిభతోనే గుర్తింపు

సాక్షి, సిటీబ్యూరో: విధులపై అంకితభావం.. నిబద్ధతతో పనిచేసి మంచి ప్రతిభ కనబరచాలని, అప్పుడే గుర్తింపు వస్తుందని ఆర్టీసీ మెహిదీపట్నం డిపో మేనేజర్ బీవీకే మూర్తి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా డిపో ఆవరణలో ఆదివారం ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్, సూపర్‌వైజర్లకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ.. రీజియన్‌లో మెహిదీపట్నం డిపోను మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కాగా ఆర్టీసీ పంచ సూత్రాలు పాటించడం వల్లే తనకు ఈ అవార్డు సాధ్యమైందని, ఇందుకు సహకరించిన డీఎం, ఇతర అధికారులకు ఉత్తమ డ్రైవర్‌గా ఎంపికైన ఎంఏ సలీం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ సరస్వతి, సూపరింటెండెంట్ కొండల్‌రావు, ఎంఎఫ్ ఎంఏ రహమాన్ తదితరులు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన అవార్డు గ్రహీతలకు డీఎం సన్మానించి.. పురస్కారాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.



ఉత్తమ డ్రైవర్‌గా ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎంఏ సలీం

నేత్రపర్వం.. మల్లన్న కల్యాణోత్సవం



మల్లన్న కల్యాణోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు

మణికొండ: పుప్పాలగూడలోని మల్లన్న స్వామి కల్యాణోత్సవాన్ని గ్రామ కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మూడు రోజులుగా జరుగుతున్న మల్లన్న కల్యాణోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం గ్రామస్తులు పెద్ద ఎత్తున గంపలు ఎత్తుకుని మల్లన్న స్వామి దేవాలయానికి చేరుకున్నారు. అక్కడే స్వామి వారికి బోనాలను సిద్ధం చేసుకున్నారు. మధ్యాహ్నం మల్లన్నభ్రమరాంబ అమ్మవార్ల కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. అనంతరం దేవాలయం ఆవరణలో నిర్వహించన ప్రసాద వితరణలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సాయంత్రం అగ్నిగుండాలు తొక్కటంతోపాటు భక్తులు మల్లన్న స్వామికి బోనాలను సమర్పించారు. మల్లన్న కల్యాణోత్సవంలో మణికొండ మున్సిపల్ చైర్మన్ కె. నరేందర్ ముదిరాజ్, వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు డి.సీతారాం, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు బి.రవికాంత్ రెడ్డి, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు ఎం.జితేందర్ పాల్గొన్నారు. కల్యాణ మహోత్సవాన్ని గ్రామ కురుమ సంఘం అధ్యక్షుడు సురేష్, ఉపాధ్యక్షుడు మహేష్, మండల ఉపాధ్యక్షుడు గుట్టమీది నరేందర్, సభ్యుడు జి.విఠల్‌లతో పాటు సంఘం నాయకులు, సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట ఏర్పాట్లు చేశారు.

'విలేజ్ ఇన్నోవేషన్ అవార్డ్స్-2025



గ్రామీణ ఆవిష్కర్తలను సన్మానించిన దృశ్యం

రాయదుర్గం: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామీణ ఆవిష్కర్తలను ఘనంగా సత్కరించారు. ఈ మేరకు తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ (టీజీఐసీ) ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రంలోని 24 జిల్లాల్లోని 44 గ్రామాలకు చెందిన 48 మంది ఆవిష్కర్తలను ఘనంగా సత్కరించారు. 2024 లో 'ఇంటింటా ఇన్నోవేటర్' పేరిట టీజీఐసీ ద్వారా గుర్తించబడిన ఆవిష్కర్తలు తమ స్థానిక సమస్యలకు పరిష్కారాలను కనుగొనడమే కాకుండా తోటివారిని కూడా ఆవిష్కరణల దిశగా ప్రేరేపించిన వారికి అవార్డులను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా టీజీఐసీ తాత్కాలిక ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) మెరాజ్ ఫహీమ్ మాట్లాడుతూ 'విలేజ్ ఇన్నోవేషన్ అవార్డ్స్-2025 ద్వారా సమాజాన్ని ప్రగతి వైపు నడిపించే సామూహిక స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు .మొత్తం 48 మందిలో చిన్నారులతో బాటు సీనియర్ సిటిజన్లు, గృహిణులు ఉన్నారని పేర్కొన్నారు.